07.09_Thur-Tharanam 1-8.qxd 9/6/2024 6:25 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
శనివారం సెప్టెంబర్ 07, 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - శుక్ల పక్షం
తిథి:చవితి మ1.51 వరకువారం:శనివారం(స్థిరవాసరే)
నక్షత్రం చిత్ర దుర్ముహూర్తము:ఉ5.49 - 7.27
అమృతకాలం:తె3.07 - 4.52
రాహుకాలం:ఉ9.00 - 10.30
యమగండ/కేతుకాలం:మ1.30 - 3.00
వినాయక చవితి శుభాకాంక్షలు
సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 10 వైఎస్ఆర్/కడప శనివారం 07 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 10 YSR/KADAPA Saturday, 07 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# కర్ణాటకలో 'కొవిడ్' స్కామ్ కలకలం..

## కీలక పత్రాలు మిస్



బెంగళూరు: సెప్టెంబర్ 06. (తరణం బ్యూరో)కర్ణాటక లో మరో కుంభకోణం కలకలం సృష్టిస్తోంది. కొవిడ్ సమయంలో కోట్లాది రూపాయల మేర అవకతవకలు జరిగినట్లు తాజా నివేదికలో వెల్లడైంది.జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీ ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. కొన్ని కీలక పత్రాలు కనిపించకుండా పోయినట్లు ఆ కమిటీ గుర్తించింది. దీనిపై క్యాబినెట్‌లో చర్చించిన సిద్ధరామయ్య ప్రభుత్వం.. భాజపా హయాంలో చోటుచేసుకున్న ఈ అక్రమాలపై చర్యలకు సిద్ధమవుతోంది.సీఎం సిద్ధరామయ్యప్రభుత్వాన్ని ముడా స్కామ్ ఇబ్బందిపెడుతోంది. ఆయన భార్య పార్వతమ్మ పేరిట మైసూరు ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు- విజయనగరలో స్థలాలు కేటాయించింది. సీఎం మౌఖిక ఆదేశాలతో మైసూరు నగరాభివృద్ధి సంస్థ (ముడా) అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని భాజపా ఆరోపించింది. ఈ తరుణంలో భాజపా నేత, మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప హయాంలో చోటుచేసుకున్న అవకతవకలపై తాజా నివేదిక వెలువడింది. క్యాబినెట్ సమావేశంలో ఈ నివేదికపై చర్చించిన సిద్ధరామయ్య.. కొన్ని కీలక విషయాలను గుర్తించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వందల కోట్లు దుర్వినియోగం, కొన్ని కీలక పత్రాలు మిస్ అయ్యాయని కమిటీ గుర్తించిందని సిద్ధూ ఆ సమావేశంలో ప్రస్తావించినట్లు సమాచారం. అలాగే కొవిడ్ సమయంలో రాష్ట్రం వెచ్చించిన సొమ్ము మొత్తం విలువ రూ.13 వేల కోట్లు. కానీ దానిని అధికారికంగా ఎక్కడా వెల్లడించలేదు. అందులో రూ.1,000 కోట్లు స్వాహా అయినట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇచ్చిన ప్రాథమిక నివేదికకు రానున్న ఆరు నెలల్లో తుదిరూపు ఇవ్వనున్నారు. ముడా స్కామ్ వచ్చిన తరుణంలోనే 'కొవిడ్' కుంభకోణం నివేదిక వచ్చిన తరువాత మీడియా అడిగిన ప్రశ్నపై న్యాయశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ అసహనం వ్యక్తంచేశారు. "ముడా వ్యవహారంపై విమర్శలు రాబట్టి రెండు నెలలు కూడా కావడం లేదు. జస్టిస్ జాన్ మైఖెల్ కమిటీని ఏడాదిక్రితం ఏర్పాటుచేశారు. అసలు రెండింటిని ఎలా పోలుస్తారు. ఇది దురదృష్టకరం" అని వ్యాఖ్యానించారు




# బెంగాల్ హత్యాచార ఘటన.. గ్యాంగ్ రేప్ కాదు




కోల్‌కతా: సెప్టెంబర్ 06 (తరణం బ్యూరో)పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.దీనిపై కేంద్ర సంస్థ సీబీఐ ముమ్మర దర్యాప్తు చేస్తోంది. ఆ వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరిగినట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తల్లో వాస్తవం లేదని తన విచారణలో సీబీఐ గుర్తించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. నిందితుడు సంజయ్‌రాయ్ ఒక్కడే ఈ దారుణానికి ఒడిగట్టాడని నిర్ధరించినట్లు పేర్కొన్నాయి. అలాగే దర్యాప్తు తుదిదశకు చేరుకుందని, త్వరలో కోర్టులో అభియోగాలు దాఖలు చేయనుందని తెలిపాయి.తొలుత ఈ కేసును బెంగాల్ పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే ఆ విచారణపై అనుమానాలు వ్యక్తంకావడంతో కోల్‌కతా హైకోర్టు ఆ కేసును సీబీఐకి బదిలీ చేసింది. 'కేసు పూర్తిచేయడానికి నేను ఐదు రోజుల సమయం అడిగాను. కానీ దానిని సీబీఐకి బదిలీ చేశారు. రోజులు గడుస్తున్నా న్యాయం మాత్రం లభించడం లేదు. అలాగే కేసు పురోగతి గురించి ఎలాంటి వివరాలు ఇవ్వడం లేదు" అంటూ మమత విమర్శలు చేస్తోన్న తరుణంలో తాజా వార్తలు వచ్చాయి.ఇదిలాఉంటే.. ఆర్జీ కర్ ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో ఆగస్టు 9న పీజీ వైద్య విద్యార్థి విగత జీవిగా కనిపించి ఉండటాన్ని గుర్తించారు. తొలుత ఆత్మహత్య చేసుకుందని అధికారులు చెప్పినప్పటికీ.. హత్యాచారమని దర్యాప్తులో తేలింది. వాలంటీర్‌గా పనిచేస్తున్న సంజయ్‌రాయ్‌ను ఈ కేసులో పోలీసులు ఘటన జరిగిన మరుసటి రోజే అరెస్టు చేశారు. అతడి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని పరిశీలించగా.. పలు అశ్లీల వీడియోలు ఉన్నట్లు గుర్తించారు.సంజయ్ రాయ్‌ను సీబీఐ విచారించిన సందర్భంగా అతడి ప్రవర్తన గురించి పలు విషయాలు వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. "సంజయ్ రాయ్‌లో పశ్చాత్తాపం లేదు. ప్రతి నిమిషం చోటుచేసుకున్న విషయాలను గుక్కతిప్పకుండా మొత్తం ఎపిసోడ్‌ను వివరించాడు. దాన్నిబట్టి చూస్తే అతనికి ఎటువంటి పశ్చాత్తాపం లేనట్లు కనిపించింది. అయితే, నేరం జరిగిన ప్రదేశంలో నిందితుడు ఉన్నాడని చెప్పడానికి సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలున్నాయి. ఆగస్టు 8 ఉదయం 11 గంటలకు శ్వాసకోశ విభాగం సమీపంలో రాయ్ కనిపించాడు. ఆగస్టు 9 తెల్లవారుజామున 4 గంటలకు మళ్లీ అదే బిల్డింగులోకి వెళ్లినట్లు సీసీటీవీలో రికార్డయ్యింది" అని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సీబీఐ అధికారి గతంలో వెల్లడించారు.

# పాస్‌పోర్టు అంశం.. హైకోర్టులో జగన్ పిటిషన్




అమరావతి: సెప్టెంబర్ 06. (తరణం బ్యూరో)ఏపీ హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పిటిషన్ వేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది. జగన్ లండన్ టూర్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినట్లు కోర్టుకు పిటిషనర్ న్యాయవాది తెలిపారు.విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని పాస్ పోర్ట్ కార్యాలయం చెప్పింది. ఎన్‌ఓసీ తీసుకోవాలని జగన్‌కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. దీంతో పాస్‌పోర్టుకు ఎన్‌ఓసీ ఇవ్వాలని పిటిషనర్ కోరారు. ఈ అంశంలో తదుపరి విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది.

# విజయవాడ పారిశుద్ధ్య పనుల్లో వేగం పెంచండి...:

## సీఎం చంద్రబాబు ఆదేశం



విజయవాడ: సెప్టెంబర్ 06 (తరణం బ్యూరో) నగరంలో వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు సీఎంకు వివరించారు.ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్ల శుభ్రతను మరింత వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. వరదలకు ఇళ్లల్లో చెడిపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను రిపేర్ చేయించేందుకు నిపుణులను పిలిపించాలన్నారు. బుడమేరుకు పడిన గండ్ల పూడ్చివేత పనులను సీఎంకు అధికారులు వివరించారు.ఆర్మీ సహకారంతో గండ్ల పూడ్చివేతమరోవైపు బుడమేరు గండ్ల పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్‌ఫోర్స్ విభాగం పనిచేస్తోంది. యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి.. ఇప్పటికే రెండు గండ్లను పూడ్చివేశారు. క్లిష్టంగా ఉన్న మూడో గండికి ఆర్మీ సహకారంతో పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి కవులూరు వద్ద బుడమేరు వద్దకు మద్రాస్ ఆర్మీ చేరుకుంది. పరికరాలతో రంగంలోకి దిగింది. శరవేగంగా ఇక్కడ పనులు కొనసాగుతున్నాయి.వరద బాధితులకు నేటి నుంచి నిత్యావసర కిట్లు పంపిణీవరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యావసర కిట్లను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వీటిని పంపిణీ చేస్తారు. మొదటి రోజు 50 వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఒక్కో కిట్‌లో 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి, 2 కిలోల బంగాళదుంపలు, లీటర్ నూనె ఉంటాయి. మొత్తం 2 లక్షల కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈపోస్ మిషన్ ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డు లేని వారికి.. ఆధార్, బయోమెట్రిక్‌ల ద్వారా అందించనున్నారు.

# నేనూ రైతునే.. వారి పరిస్థితులు బాగా తెలుసు :

## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్



ఖమ్మం: సెప్టెంబర్ 06 (తరణం బ్యూరో)ఖమ్మం పరిసరాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటించారు. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కలిసి వరద ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు.అనంతరం ఖమ్మంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేంద్రం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. 'భారీ వరదలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.సంక్షోభ పరిస్థితుల్లో వారికి కేంద్రం అండగా నిలుస్తుంది. గత ప్రభుత్వం కేంద్రం నిధులను దారి మళ్లించింది. ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధులను సరిగ్గా వినియోగించుకోలేదు. నేను కూడా రైతునే.. రైతుల పరిస్థితి బాగా తెలుసు. వరదల కారణంగా వరి, ఇతర పంటలు బాగా దెబ్బతిన్నాయి. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు. పశువులు, ఇతర మూగ జీవాలు ప్రాణాలు కోల్పోయాయి. కేంద్ర ప్రభుత్వం తరఫున వరద బాధితులకు అండగా నిలుస్తాం" అని శివరాజ్ సింగ్ చౌహాన్ హామీ ఇచ్చారు.

07.09_Thur-Tharanam 1-8.qxd 9/6/2024 6:25 PM Page 2



# జీవనదిలాంటి వారు ఉపాధ్యాయులు

## -విద్యార్థులను సామాజిక బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దాలి
## ఉపాధ్యాయ రంగం వృత్తికాదు...బాధ్యత
## -ఏలూరు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



ఏలూరు,సెప్టెంబర్ 06( తరణం ప్రతినిధి) స్థానిక జెడ్పి సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా గురువారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమం ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఇఓ ఎస్. అబ్రహాం పాల్గొన్నారు. స్వాగత నృత్యం, మా తెలుగుతల్లికి మల్లెపూలదండ ప్రార్థనాగీతంతో జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పుష్పాలంకరణ గావించి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మంచి విజ్ఞానం అందించే భోధనతో పాటు విద్యార్థులను సామాజిక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ రంగం వృత్తిగా భావించకుండా సామాజిక బాధ్యతగా గుర్తెరగాలన్నారు. తాను విద్యార్థిదశలో చోటు చేసుకున్న పలు సంఘటనలను సభలో పేర్కొంటూ తాను ఈస్థాయికి చేరుకోవడంలో తోడ్పడిన తమ తల్లిదండ్రులను తొలి గురువులుగా, పాఠశాల,జూనియర్ కళాశాల , ఐఐటి ల్లల్లో తనకు విజ్ఞానం, మనోధైర్యాన్ని అందించడంలో పాటుబడిన ప్రతి ఉపాధ్యాయులు,ప్రొఫెసర్లకు ఎంతో రుణపడివున్నని వారందరికీ ధన్యవాదాలు తెలుకుంటూ సాష్టాంగ నమస్కారం తెలియజేస్తున్నాని తెలిపారు. ప్రతి పాఠశాలలో తమ ప్రతిభ పాటవలతో కొందరు ఉపాధ్యాయులు విద్యార్థులకు చిరకాలం గుర్తుండిపోతారని పాఠశాల, కళాశాల, ఐఐటి లలో విద్యను అభ్యసంచే సమయంలో గురువు అందించిన జ్ఞానంతోపాటు, బాధ్యతలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. తాను విద్యనభ్యసించిన జూనియర్ కళాశాలలో సైన్సు ల్యాబ్ కు తనపేరు పెట్టి ఫొటో పెట్టారని అదిచూసి ఉపాధ్యాయులను తన పేరు ఎందుకూ పెట్టారని అడుగగా ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించి ఐఎఎస్ సాధించిన మీస్ఫూర్తిని కళాశాలలో ఇతర విద్యార్థులు కూడా ఆదర్శంగా తీసుకొని వారు కూడా ఉన్నత శిఖరాలు సాధించడానికి ప్రేరణ కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినట్లు వారు తెలపడం ఎంతో ఆనందనిస్తుందన్నారు. తమ తండ్రి చిన్నతనం నుండి ఎన్నో పుస్తకాలను తెచ్చి తమలో పుస్తక పఠనం ఆసక్తి కలిగించారని, త ద్వారా విద్యాజ్ఞానాన్ని సాధించగలిగానని అన్నారు. కోవిడ్ సమయంలో రెండు నెలలుపాటు ఎస్ఇఇ ఆర్డి సిలబస్ పుస్తకాలు రూపొందించడంలో ఎందరో ఉపాధ్యాయులు బాధ్యతతో పనిచేయడం ఇప్పటికీ మరువలేనిదని కలెక్టర్ అన్నారు. వారి విధి నిర్వహణ ఎంతో స్ఫూర్తిదాయకమని జిల్లాను విద్యారంగంలో రోల్ మోడల్ గా సాధించడానికి

ఉపాధ్యాయులు కృషిచేయాలి అని అన్నారు కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ గురుపూజోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థుల్లో ఇమిడివుండే ప్రతిభను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు. సమాజానికి గురువే ప్రధమమని మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని అంటామని సమాజం అభివృద్ధిలో మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులే ప్రధమ గురువని ఆయన పేర్కొన్నారు. రేపటి సమాజం మార్పులకోసం ఉపాధ్యాయులు విద్యార్థులకు భోధించే విద్యాబోధనలో, క్రమ శిక్షణలోను గురువులు బాధ్యత తీసుకోవల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో విలువైనదని విద్యార్థుల భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. చదువులపై విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. నేటి సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్స్ వినియోగం ఎక్కువగా చేస్తున్నారని దానివల్ల మంచికన్నా చెడు ఎక్కువ జరుగుతుందని ఈ విషయంలో తల్లిదండ్రులతోపాటు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు సెల్ ఫోన్ వినియోగంవల్ల మంచి చెడులను వివరించాలని ఆమె కోరారు. విద్యార్థినులకు బాడ్ టచ్ గుడ్ టచ్ల పై అవగాహన కల్పించాలన్నారు.దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతివ్యక్తి జీవితంలో గురువు, తల్లిదండ్రుల పాత్ర ఉంటుందని అన్నారు. మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాత అంతగొప్పస్థానం గురువుకే దక్కుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధనలు నేర్పించి వారి భవిష్యత్ ను తీర్చిదిద్దడంలో

ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ మంచి విద్యనందించడం అత్యున్నత మార్గం అని అలాంటి విద్యనందిస్తున్న ఉపాధ్యాయులను గౌరవంగా సత్కరించే కార్యక్రమంలో ఆనందంగా ఉందని ఎస్పీ పేర్కొన్నారు. తాను కూడా ముందుగా మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు జిల్లా ప్రజా పరిషత్ స్కూల్లో, నవోదయ స్కూల్లో విద్యాభ్యాసం చేశానన్నారు.ఉపాధ్యాయులు చేసేది ఉద్యోగం కాదని సమాజంలో ఉపయోగపడే వ్యక్తులను తయారు చేసే వారే ఉపాధ్యాయులన్నారు, తాము చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధత తో చదువును నేర్పించే వారని, అన్ని విషయాలలో ప్రాముఖ్యతను ఇస్తూ విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సిలబస్ ను ఉపాధ్యాయుల యొక్క సొంత డబ్బులతో గైడ్ల కొనుగోలు చేసి విద్యార్థులకు అందచేసి విద్యలో ముందుంజ వేసే విధముగా తీర్చిదిద్దారన్నారు.విద్యార్థి దశలో విద్యార్థిని విద్యార్థులు మంచి స్టూడెంట్స్ చెడ్డ స్టూడెంట్స్ అని ఉండరని , అది స్కూల్లో చదువును నేర్పే ఉపాధ్యాయులు చెప్పే సామాజిక విలువలను వలన సమాజంలో ఉన్నతమైనటు వంటి పదవులు గాని రాజకీయవేత్తలు గాని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను తయారు చేసే వారి ఉపాధ్యాయులని తెలియచేస్తూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులను తయారు చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నతమైన క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని, వీరు అందించే విద్యాబోధనలు ద్వారా శాస్త్రవేత్తలు, రాజకీయ వేత్తలు, తదితర గొప్ప వ్యక్తులుగా తయారుచేసి ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో బాగస్వాములు చేయాలని దీనికి ప్రతి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని అన్నారు. ఉపాధ్యాయవృత్తికాదని బాధ్యత అని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలేనిదే మరేఇతరవృత్తి ఉండదని అంతటి గొప్పవృత్తిలో ఉన్న ఉపాధ్యాయులందరికి అభినందనలు తెలియజేశారు. ు31 మందికి పురస్కారాలు... గురుపూజోత్సవ సందర్భంగా జిల్లాలో 31 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చేతులమీదుగా అవార్డులు అందించి సన్మానించారు. ఈ అవార్డులలో గ్రేడ్-2 హెడ్మాస్టర్స్, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్ జిటిలు, ఎస్ఎస్ సి 2023-24, అత్యధిక శాతం పాసయ్యిన స్కూల్ ప్రిన్సిపాల్స్ కి,అత్యధిక ఎన్రోలమెంట్ హెచ్ఎం లకి ఉపాధ్యాయ వృత్తిలో ఒక్కరోజుకూడా సెలవు వినియోగించుకోకుండా పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయునికి, జాతీయ స్థాయిలో లెవిల్ విన్నర్ గా పాల్గొన్న స్కూల్ మాస్టర్ కి అవార్డులను అందించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఇఓ నిర్మలాజ్యోతి, యంఇవోలు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యాశాఖ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళకు కనిపించే ప్రత్యక్ష దైవాలే గురువులు

## గీతాంజలి విద్యా సంస్థల అధినేత
## ఎస్.వి. రమణ



రాజంపేట.సెప్టెంబర్. 6 (తరణం ప్రతినిధి)కళ్ళకు కనిపించే ప్రత్యక్ష దైవాలే గురువులని గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి.రమణ తెలిపారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని రాజంపేట పట్టణం ఆర్ఎస్ రోడ్డు లోని గీతాంజలి జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రత్యేక కేకులు కట్ చేసి ఉపాధ్యాయులకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాలలో పని చేస్తున్నటువంటి అధ్యాపకులు కళాశాల కరస్పాండెంట్ ఎస్. వి. రమణ ను సత్కరించి బుద్ధ విగ్రహాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నటువంటి పలువురు విద్యార్థులు గురువులకు గురుదక్షిణ సమర్పించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత ఎస్ వి. రమణ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడమే కాకుండా ఓ అత్యుత్తమ నవ సమాజాన్ని నిర్మించగల సత్తా ఉపాధ్యాయులకు ఉందని తెలిపారు. నవ సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని వివరించారు. వృత్తిని దైవంతో భావిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ మట్టిలోని వేలాదిమంది మాణిక్యాలను వెలికి తీసే ఉత్తమ ఉపాధ్యాయులు ఎంతోమంది ఉన్నారని వారందరికీ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వందనాలు తెలియజేస్తున్నానని చెప్పారు. గురువు లేనిదే విద్య లేదు విద్య లేనిదే జ్ఞానం లేదు.. జ్ఞానం లేకపోతే ఈ లోకం మనగుడే ఉండదు ..అందుకే గురువులు కనిపించే ప్రత్యక్ష దైవాలని పేర్కొన్నారు. మనల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి వారు చేస్తున్న కృషి వెలకట్టలేని అందుకే జీవితంలో ప్రతి ఒక్కరు వారికి ఉన్నత స్థానం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ,అధ్యాపకులు సూర్య నారాయణ, పలుకూరు రామాంజనేయులు, విమల కుమారి, నాగ మునీంద్ర, గంగరాజు, సునీత శ్రీధర్ రమేష్ రెడ్డయ్య శ్రీహరి లతోపాటు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పణ

ఒంటిమిట్ట సెప్టెంబరు 6 తరణం విలేకరికడప జిల్లా ఒంటిమిట్ట మండల పరిధిలోని నరవకాటి పల్లి గ్రామం లోని భూ సమస్య లను పరిష్కరించాలని మండల తెలుగుదేశం పార్టీ మైనార్టీ మాజీ అధ్యక్షులు ఎస్. గఫార్ రహిమాన్ మండల తహసిల్దారు రమణమ్మకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పేదలకు ఇంటి స్థలాలు, భూమి లేని నిరుపేదలకు వ్యసాయభూములను మంజూరు చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో యం. వెంకటయ్య, యం సుబ్బయ్య, బి.గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితుల సహాయార్థం రిట్కెర్డు రెవెన్యూ ఉద్యోగుల దాతృత్వం

## సీఎం సహాయనిధికి రూ.1,10,116 ఆర్థికసాయం
## కలెక్టర్ ఆనంద్‌కు చెక్కు అందజేత



నెల్లూరు సెప్టెంబర్ 6(తరణం బ్యూరో )విజయవాడలోని వరద బాధితుల సహాయార్థం నెల్లూరుజిల్లా రిట్కెర్డు రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు తమ దాతృత్వం చాటుకున్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో సీఎం సహాయనిధికి రూ.1,10,116 చెక్కును జిల్లా కలెక్టర్ ఆనంద్‌కు అందించారు. అలాగే అసోసియేషన్ ట్రెజరర్ నంబూరు మస్తానయ్య మరో రూ.15వేల చెక్కును సిఎంఆర్ఎఫ్‌కు జమ చేయాలని కలెక్టర్‌కు అందించారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన రిట్కెర్డ్ రెవెన్యూ ఉద్యోగులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ముత్యం నరసింహులు, ప్రధాన కార్యదర్శి దూర్జటి వెంకట సుధాకర్‌రావు, ట్రెజరర్ నంబూరు మస్తానయ్య, వైస్ ప్రెసిడెంట్ జనార్దన్‌రావు, వి.కృష్ణారావు, రామలింగేశ్వరరావు, అక్కరాజు మధుసూదన్‌రావు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ విద్యాసంస్థలలో ముందస్తు వినాయక చవితి సంబరాలు

## -ఏజీఎం చెన్నకేశవ రాజు



కడప సెప్టెంబర్ 06( తరణం విలేకరి)స్థానిక పకీరుపల్లిలోని నారాయణ విద్యాసంస్థలలో ముందస్తు వినాయక చవితి సంబరాలు అట్టహాసంగా జరిగాయి అని స్కూల్ ఏజీఎం చెన్నకేశవ రాజు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్కూల్ ఏజీఎం చెన్నకేశవ రాజు ఈ కార్యక్రమాన్ని పూజతో ప్రారంభించారు. వినాయక చవితి విశిష్టత గురించి వివరించారు. విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల దుస్తులతో అందరినీ అలరించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల వినాయకుని ప్రతిమలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ వై రవికుమార్ ఏవో విజయ్ కుమార్ అకాడమిక్ డీన్ యదుకృష్ణ వైస్ ప్రిన్సిపల్ మల్లీశ్వరి , మనిషా కోఆర్డినేటర్స్ వినోద్ కుమార్ జరూష,స్వాతి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడి కేంద్రానికి తనిఖీ చేసిన సిడిపిఓ



సిద్దవటం సెప్టెంబర్ 6(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మండలంలోని మాధవరం-1 పంచాయతీ ఎస్.కే.ఆర్ నగర్ లోని అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం కడప అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ సునంద ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో ఆహార పదార్థాలను పాఠశాలలోని పరిశుభ్రత,పరిసరాలను పరిశీలించారు.పోషకాహార మాసోత్సవాల్లో నిర్వహించిన నిత్యావసరాల సరుకులతో చేసిన ఆకృతులను పరిశీలించారు.గర్భవతులు బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం పోషకాహార వాటికను పరిశీలించి గర్భవతులు బాలింతలకు ఆకుకూరలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ శోభారాణి,సూపర్వైజర్,శ్రీవిద్య, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

07.09_Thur-Tharanam 1-8.qxd 9/6/2024 6:25 PM Page 3



# బ్రహ్మం సాగర్ ని పరిశీలించిన డి.యస్.పి.



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 06(తరణం విలేఖరి) : మండలంలోని బ్రహ్మ సాగర్ లో వినాయకుని నిమజ్జనం కోసం ఏర్పాట్లను మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పరిశీలించారు. వినాయక నిమజ్జనంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. వినాయక విగ్రహాలు సంఖ్యను అందుకు అవసరమైన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్, బి.మఠం యస్ఐ చంద్రశేఖర్, తహశీల్దార్ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి సహకరించండి

## - ఎంపీ వేమిరెడ్డి

## కేంద్ర రహదారుల అభివృద్ధి విభాగం డైరెక్టర్ జనరల్‌కు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి

నెల్లూరు సెప్టెంబర్ 6(తరణం బ్యూరో )జిల్లా పరిధిలోని కోవూరు నియోజకవర్గంలో రూ. 49 కోట్ల అంచనాతో బుచ్చి-ఉటుకూరు రహదారి అభివృద్ధికి సహకరించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర రహదారుల అభివృద్ధి విభాగం డైరెక్టర్ జనరల్ సారంగి కోరారు. ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో సారంగి గ మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి.. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా రహదారుల అభివృద్ధికి సంబంధించి వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని బుచ్చి-ఊటుకూరు రహదారిని అభివృద్ధి చేయాల్సిన ప్రాధాన్యాన్ని ఎంపీ గారు ఆయనకు వివరించారు. ఇదే విషయమై కేంద్ర హైవేలు, రోడ్డు రవాణా శాఖమంత్రి నితిన్ గడ్కరీ గారికి కూడా వివరించినట్లు తెలిపారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ (ఆర్ %ు%బి ), జాతీయ రహదారులు మరియు సి ఆర్ ఎఫ్ ఈ ప్రతిపాదనను 2024-25 సంవత్సరంలో సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ పథకం కింద ఆమోదించినట్లు వివరించారు. ప్రస్తుత 2024-25 సంవత్సరానికి సి ఆర్ ఐ ఎఫ్ పథకం కింద పరిపాలనా ఆమోదం పొందారని, వీలైనంత త్వరగా పనిని పూర్తి చేయమని సంబంధిత అధికారులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బుచ్చి-ఉటుకూరు రోడ్డు -347) ఒక ముఖ్యమైన రాష్ట్ర రహదారి అని, ఇది మూడు మండల కేంద్రాలను అంటే బుచ్చిరెడ్డి పాలెం, కొడవలూరు మరియు విడవలూరు మరియు



%చీ‌ఎ%-67 మరియు -16లను కలుపుతుందన్నారు. ఈ రహదారి ద్వారా తీరప్రాంత గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పాటు అవుతుందన్నారు. వ్యవసాయ మరియు ఆక్వా ఉత్పత్తులను సమీప మార్కెట్‌లకు రవాణా చేయడానికి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మత్స్యకారులను తరలించడంలో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. కాబట్టి ఎంతో ప్రాధాన్యం ఉన్న ఈ రహదారి అభివృద్ధికి సహకరించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు.

# పెద్దపల్లి మాజీ సర్పంచ్ నాగం వెంకటసుబ్బమ్మ మృతి



సిద్ధవటం సెప్టెంబర్ 06(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) పెద్దపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నాగం వెంకటసుబ్బమ్మ అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలు సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామానికి చెందిన మాజీ మండల పరిషత్ అధ్యక్షులు కీర్తిశేషులు నాగం లక్ష్మి రెడ్డి సతీమణి వెంకటసుబ్బమ్మ. ఆమె పెద్దపల్లి గ్రామపంచాయతీకి సర్పంచిగా గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారు.ఆమె మృతదేహాన్ని బాకరాపేట లో స్వగృహంలో ఏర్పాటు చేశారు ఆమెను చూసేందుకు స్థానికులు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి నివాళులర్పించారు.ఆమెకు ఆత్మ శాంతి చేకూరాలని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఉదయం 9 గంటలకు బాకరాపేటలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు

# ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు.



మదనపల్లి సెప్టెంబర్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :టీచర్స్ డేని పురస్క రించుకొని మదనపల్లె లో శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ వారి ఆధ్వర్యంలో గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి మదనపల్లె శాసన సభ్యులు మహమ్మద్ షాజహాన్ బాషా ముఖ్య అతిథి గా హాజరయ్యారు. పార్టీ అధ్యక్షులు మణికంటె నారాయణ, పార్టీ ప్రధాన కార్యదర్శి జనశాల గురు నారాయణ ఆచారి ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు షాజహాన్ బాషా ప్రసంగిస్తూ సమాజంలో బాల్యదశలో విద్యార్థులను భావిభారత పౌరులుగా, వారిని ఉన్న స్థితి నుంచీ ఉన్నత స్థాయికి తీర్చిదిద్దే వారు కేవలం ఉపాధ్యాయు లేనని, అటువంటి గురువులను మన దేశ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురు పూజోత్సవం జరుపుతూ సన్మానించడము తనకు గౌరవంగా ఉన్నదని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పెన్షనర్ ఉపాధ్యాయులైన విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి కదిరి నరసింహులు, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి ఏ. శ్రీనివాసయ్య, విశ్రాంత ప్రధానో పాధ్యాయుడు మునిగోటి శ్రీనివాస శర్మ, డీ. శకుంతలమ్మ, మణికంటె నారాయణ, పీ. రెడ్డెప్ప లను ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మునిగోటి శ్రీనివాస శర్మ మాట్లాడుతూ సమాజంలో గురువు యొక్క స్థానం అత్యంత పరమ పవిత్రమైనది, విశిష్టమైనదన్నారు. పురాణాలలో, చరిత్రలో గురువు యొక్క స్థానం విలువ గూర్చి తెలిపే సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. చిన్న పిల్లల లోని అజ్ఞానాన్ని పారద్రోలి ఆత్మ విశ్వాసాన్ని పుష్కలంగా నింపి మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది జీవిత గమనాన్ని మలుపు తిప్పుతున్న గురుదేవుళ్ళకు మనం ఏమివ్వగలవాళ్ళము.?అక్షరార్చన తప్ప.ఈ సమావేశం లో శకామకోటి ప్రసాద రావు, పెన్షనర్ పార్టీ సభ్యులు పోతబోలు రెడ్డెప్ప,జగన్మోహన్, కానాల రాజన్న,పీ. కృష్ణమూర్తి, పీ.వీ. వెంకటేశ్వర రావు, వీ.ఎం. నాగరాజ, రంగనాథాచార్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహా కల్ప లో ఫ్రైడే డ్రై డే.



కడప కార్పొరేషన్, 6(తరణం విలేకరి)రాజీవ్ గృహ కల్ప కాలనీ లో జరిగిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు పాల్గొని ప్రజలకు డెంగీ, మలేరియా జ్వరాలు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు, దోమలు కుట్టకుండా రాత్రి పూట దోమతేరాలు వాడాలని , కాలనీ లో ఇళ్ల మధ్యలో వున్న గడ్డి మొక్కలు తీసివేయాలని మున్సిపల్ సిబ్బంది ని ఆదేచించారు. జ్వరాలు వస్తే దగ్గరలో వున్న రిమ్స్ ఆసుపత్రికి వెళ్లాలని చెప్పారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా మలేరియా అధికారి మనోరమ,అనూస మెడికల్ ఆఫీసర్,ఎపిఢమాలాజిస్ట్ ఖాజామోదిన్, వెంకట రెడ్డి అసిస్టెంట్ మలేరియా అధికారి, నాగలక్ష్మి రెడ్డి మలేరియా సబ్ యూనిట్ అధికారి,శంకర్ రెడ్డి ఆరోగ్య విస్తరణ అధికారి, ఏ ఎన్ మ్, ఆశాలు పాల్గొన్నారు

# శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో ఘనంగా గురుపూజ దినోత్సవం వేడుకలు

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 06(తరణం విలేఖరి) : మండలంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో మొదటి ఉప రాష్ట్రపతి, రాజకీయవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి ఆ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు పురస్కరించుకుని గురుపూజ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటిగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ ముండ్లపాటి చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువనేటువంటి వారు అజ్ఞానపు చీకటి నుండి విజ్ఞానపు జీవన విధానంలోకి తీసుకొచ్చి గొప్ప జ్ఞానవంతుడే గురువని తల్లిదండ్రులు మనకు ప్రాణం పోసి జీవితం ప్రసాదిస్తే ఆ జీవితాన్ని అంధకారపు చీకటి నుండి ఉత్తమ మార్గం వైపు నడిపించేవాడు గురువని అటువంటి గురువులను ఎవరు మరవకూడదని గురువులు చెప్పిన పాఠాలను ఎప్పటికప్పుడు శ్రద్ధ శక్తులతో నేర్చుకొని మీ జీవితాల్లో వెలుగులు నింపుకొని గొప్ప ఉన్నత స్థాయిలో నిలవాలని విద్యా బోధన చేసిన గురువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



అధ్యాపకులు శారద, జగన్, స్వప్న, తులసి, సందీప్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవాడ వరదలనుజాతీయ విపత్తుగా ప్రకటించాలి.

## రూ 5000 కోట్లువిడుదల చేయాలి.

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు.

కమలాపురం, వేంపల్లి. సెప్టెంబర్ 6(తరణం విలేకరి) విజయవాడ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం వెంటనే రు 5 వేల కోట్లు విడుదల చేయాలి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎన్. తులసి రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం వేంపల్లి లోవిలేకరులతో మాట్లాడుతూ.విజయవాడ నగరం ఆంధ్రప్రదేశ్ కు గుండెకాయ.సాంస్కృతిక రాజధాని.బుడమేరు వరద,కృష్ణమ్మ వరద,కొండ చరియలు విరిగి పడడం ముప్పేట దాడి వల్ల కనీవినీ ఎరుగని నష్టం వాటిల్లింది.33 మంది మృతి చెందారు 275 పశువులు చనిపోయాయి.1056 కోళ్ళు చనిపోయాయి.5.02 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది.2.05 లక్షల రైతులు నష్టపోయారు.73 చెరువులకు గండ్లు పడ్డాయి. 3756 కిలోమీటర్లరోడ్లుపూర్తిగాదెబ్బతిన్నాయి. పునరావాస కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వచ్చారు.జలప్రళయం అని ఆయనే చెప్పారు.ఈ నేపథ్యంలో మళ్ళీ సాధారణ స్థితికి



రావాలంటే భారీ స్థాయిలో నిధులు కావాలి.కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం విజయవాడ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి రూ 5వేల కోట్లు తక్షణం విడుదల చేయాలి. కాంగ్రెస్ శ్రేణులు సహాయ కార్యక్రమాలలో ముమ్మరంగా పాల్గొనాలని విజ్ఞప్తి.

# పోతపోలు మాజీ సర్పంచ్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణి.

**ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా.**

**ప్రజలందరికి చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.**

మదనపల్లి సెప్టెంబర్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :వినాయక చవితి పండుగను పురస్క రించుకొని పోతపోలు మాజీ సర్పంచ్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల ను పంపిణి చేశారు. శుక్రవారం స్థానిక బెంగుళూరు బస్టాండ్ నందు గల తాజ్ హెూటల్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మట్టి విగ్రహాలు పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిధిగా హాజరై ప్రజలకు పంపిణి చేశారు. ప్రతి ఒక్కరికి మట్టి గణపతి ప్రతిమ, పూల మొక్క, టెంకాయి ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికి చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తాజ్ హెూటల్ అధినేత మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యం లో వినాయకుని ప్రతిమల పంపిణీ చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రజలందరు చవితి పండుగను సంతోషం గా జరుపుకోవాలని, ప్రతి కుటుంబానికి గణపతి దేవుడి ఆశీస్సులు వుంటాయిన్నారు. ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పండుగలు జరుకొనడం సంతోషం గా ఉందని పేర్కొన్నారు. ప్రతి యేటా చవితి పండుగకు వినాయకుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేయడం అనవాయితీగా నిర్వహించడం జరుగుతోందని గుర్తు



చేశారు. ఈ కార్యక్రమం లో ధాత్రి ఫౌండేషన్ అదినేత్రి డాక్టర్ స్వాతి, మాజీ టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యా సాగర్, నాయకులు తులసి రామకృష్ణ, మాజీ జడ్పిటిసి రంగప్ప, రాట కొండ మధు బాబు, సంఘం రమేష్, ఓం శాంతి పద్మావతి, తో పాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ




కమలాపురం, సెప్టెంబర్ 6(తరణం విలేఖరి)కడప నగరంలో ఎస్ ఎస్ ఎంటర్ ప్రజస్ ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. స్థానిక కోటిరెడ్డి సర్కిల్, గురుకుల విద్యాపీఠం, సాయి అపార్ట్మెంట్ పరిసరాలలో శుక్రవారం పంపిణీ చేశారు. ప్రకృతిని ప్రేమించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆలోచనతో మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా అందిస్తున్నట్లు వారు తెలిపారు. 1500 విగ్రహాలను పంపిణీ చేశామన్నారు.

# వినాయక మండపాల బాధ్యత ఉత్సవ కమిటీలదే

**వేడుకలను చక్కగా జరుపుకోండి**

**మద్యం సేవిస్తే మండపం వద్దకు నిరాకరణ**

**మన్నూరు సిఐ బివి. రమణ**

రాజంపేట. సెప్టెంబర్.6 (తరణం ప్రతినిధి)వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో చక్కగా జరుపు కోవాలని, మండపం వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించాలని మన్నూరు సిఐ బివి. రమణ తెలిపారు. వినాయక చవితి నేపథ్యంలో రాజంపేట ప్రాంతంలోని మన్నూరు సర్కిల్ పరిధిలో ఉన్నటువంటి పెనగలూరు , నందలూరు, పుల్లంపేట మండలాల్లో పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న వినాయక చవితి మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నిబంధనలపై తెలిపారు. సింగల్ విండో క్లియరెన్స్,వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు మండపాల ఏర్పాటు కోసం ఆయా శాఖల చుట్టూ తిరగనవసరం లేకుండా సింగల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని, గణేష్ ఉత్సవ నెట్ అనే వెబ్సైట్ ద్వారా అనుమతులు పొంది విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. శుక్రవారం ఉదయం వరకు పెనగలూరు నుంచి 42 కమిటీలు, పుల్లంపేట నుంచి 69 కమిటీల వారు నందలూరు మండలం నుంచి 54 కమిటీల వారు మండపాలను ఏర్పాటు చేసుకొని వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకునేందుకు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. శుక్రవారం ఇంకా ఎక్కువ సంఖ్యలో మండపాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, ఉత్సవాలను ఘనంగా ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని కోరారు. ముఖ్యంగా మండపాల వద్ద మద్యం, గంజాయి మత్తులో ఉన్న వారిని రానీయకుండా




చూసుకోవాలి, ఒకవేళ ఎవరైనా అలాంటి వారు మండపాల వద్దకు వస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలి,అక్కడ ఆ సమయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా కమిటీ పర్యవేక్షించాలని అన్నారు. ఈ విషయంలో కమిటీలు మరింత అప్రమత్తంగా వ్యవహరించి తమకు పూర్తిగా సహకరించాలని తెలిపారు.పర్యవేక్షణ తప్పనిసరి..ప్రతి మండపానికి ఒక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి పండుగ పూర్తయ్య వరకు ఆ కమిటీని బాధ్యత వహించాలన్నారు.పత్యేక కార్యాచరణ..అన్ని మండపాల వద్ద ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని, నిమజ్జనం రోజున ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా చూసుకోవాలని, దీనిపై ముందుగానే తమను సంప్రదించాలని కోరారు.గణనాధుడి దర్శనముకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలి ఉన్నారు.

# విద్యార్థులకు బంగారు భవిష్యత్తు బాటలు వేసేది ఉపాధ్యాయుడు



కడప సెప్టెంబర్ 6 (తరణం విలేకరి) కడప నగరం ఎన్జీవోస్ కాలనీ శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరిగినది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ బి నాగరాజు మాట్లాడుతూవిద్యార్థులకు బంగారు భవిష్యత్తు వేసేది ఉపాధ్యాయుడే అని బ్రహ్మదేవుడు తలరాతను రాస్తే బడి రాతలను రాసేది ఉపాధ్యాయుడు అని ప్రతి వ్యక్తి జీవితంలో గురువు తల్లిదండ్రుల పాత్ర ఉ ఒటుంది అన్నారు మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత అంత గొప్ప స్థానము గురువులకే దక్కుతుందని ఆయన ఒక ప్రకటనలో అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.శివప్రసాద్, అడ్మిన్ ఆఫీసర్ వి.మల్లికార్జున స్వామి, సీనియర్ ఉపాధ్యాయులు, రమణ, చార్లెస్, శోభారాణి, చంద్రశేఖర్, పరమేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, సుభాష్, గవాస్కర్, వనిత, కోమలి, జూనీలమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు

# వినాయక ఉత్సవాలకు సర్వం సిద్ధం

**మండపాల ఏర్పాటులో నిర్వాహకులు**



రాజంపేట.సెప్టెంబర్. 6(తరణం ప్రతినిధి)వినాయక నవరాత్రి ఉత్సవాలకు రాజంపేట ముస్తాబయింది. రాజంపేట పట్టణంతోపాటు పెనగలూరు, నందలూరు మండలాల్లోని ప్రతి పంచాయతీలోని ప్రధాన రహదారులు, కూడళ్ళు ,వీధులు, గణనాధుని ప్రతిష్టించేందుకు మండపాల తయారీ తుది దశకు చేరుకున్నాయి. చాలా చోట్ల నిర్వాహకులు పోటా పోటీగా వినాయక ప్రతిమలను తెచ్చి మండపాల్లో ఉ ఒచారు. వాటిని వస్త్రాలంకరణలో తీర్చిదిద్ది పనులు చేపడుతున్నారు. శనివారం ప్రత్యేక పూజలు చేపట్టి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. మరోవైపు ఇళ్లల్లో పండుగరోజు ప్రతిష్టించేందుకు చిన్ని గణపయ్యలు మట్టి విగ్రహలను విక్రయించే స్టాళ్లు ప్రత్యేకంగా వెలిసాయి. శివారు గ్రామీణ ప్రాంతాల నుంచి రైతులు పలు రకాల పూలు , పత్రాలు, ప్రతి పిలకలు , మామిడి ఆకులు తెచ్చి విక్రయిస్తున్నారు. దీంతో రాజంపేట పట్టణం రద్దీగా మారింది. ఒకానొక దశలో ట్రాఫిక్కు పూర్తిగా



అంతరాయం కలగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పండ్లు పూలు వినాయకునికి సమర్పించే పత్రాలు వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అదేవిధంగా మార్కెట్లో కూరగాయలు ధరలు, టెంకాయల ధరలు, బాణాసంచా, రంగులు ధరలు కూడా ఆకాశాన్ని అంటుతున్నాయి. వినాయక ఉత్సవాలకు వినియోగించే సామాగ్రి ఎంత ధర అయినా కూడా లెక్కచేయకుండా ఉత్సవ కమిటీల సభ్యులు కొనుగోలు చేస్తున్నారు. వినాయక ప్రతిమల తయారీదారులు అడుగు 1500 నుంచి 2000 రూపాయల వరకు చెబుతూ ఎన్ని అడుగుల వినాయక విగ్రహం ఉంటే అంత ధర వెచ్చించి 15 వేల నుంచి 50 వేల రూపాయల వరకు విగ్రహాలను విక్రయిస్తున్నారు. ఈసారి ప్రతి గ్రామంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు గ్రామీణ ప్రాంతంలోని యువకులు ఏర్పాటు చేసుకున్నారు ఎంత ధర అయినా లెక్కచేయకుండా విగ్రహాలను కొనుగోలు చేసి ఆనందోత్సవాల నడుమ గ్రామాలకు తీసుకెళ్తున్నారు. దీంతో ఈరోజు నుంచే గ్రామీణ ప్రాంతాల్లో రాజంపేట పట్టణాల్లో మండల హెడ్క్వార్టర్లలో వినాయక చవితి ఉత్సవాల సందడి నెలకొంది.

# జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు**




కడప సెప్టెంబర్ 6 (తరణం క్రైమ్ రిపోర్టర్)వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని.. అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా... ఆనందంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు సూచించారు.

# మనస్వి ఓణి కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి బీసీనాయకులు గుట్ట బాబు

అన్నమయ్యసెప్టెంబర్ 6 తరణం బ్యూరో)శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి టౌన్, పిరయ్య వీధిలో నివాసం ఉన్న, సుండుపల్లి మండలం, పొలిమేర పల్లె గ్రామం, గుంతరాచపల్లి కుచెందిన చోళ రాజు కవితమ్మ, , రామ్మోహన్ రాజు ,దంపతులఏకైక కుమార్తె లిమనస్విలిఓణీ ఫంక్షన్ భాను హరిరెసిడెన్సి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు( గుట్ట బాబు) .ఈ కార్యక్రమంలో బలరాం రాజు, సాయికుమార్ రాజు, రామ్మోహన్ రాజు, రామరాజు, పరమేశ్వర రాజు, పల్లపు రెడ్డయ్య ,నాగరాజు, ముద్దుశెట్టి రామయ్య, వెంకట్రామ రాజు, బత్తిన శ్రీనివాసులు రెడ్డి, రామరాజు, రెడ్డయ్య రాజు, రఘురాం రాజు తదితరులు పాల్గొన్నారు.



07.09_Thur-Tharanam 1-8.qxd 9/6/2024 6:25 PM Page 5



# జిల్లాలో 155 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

## ఆకట్టుకున్న సాంస్కృత కార్యక్రమాలు





నిర్మల్ సెప్టెంబర్ 6(తరణం బ్యూరో ) ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా 155 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కాబడి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు డి ఇ వో రవీందర్ రెడ్డి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తదితరులచే సన్మానించబడ్డారు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్కే కన్వెన్షన్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం లో సంస్కృత కార్యక్రమాలు సబికులను ఆకట్టుకున్నాయి నిర్మల్ జిల్లాలోని ముగ్గురు ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కాగా జిల్లాలో వందల సంఖ్యలో ఉత్తమ ఉపాధ్యాయ ఉపాధ్యాయనిలు ఎన్నిక కాబడ్డారు ప్రశంస పత్రం అందజేస్తూ జ్ఞాపిక శాలువాలతో ఒక్కొక్కరిని సన్మానించారు మండలానికి చెందిన అగోలం విజయతో పాటు పలువురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

## సమాజంలో గురువులకు సుస్థిర స్థానం
## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ సెప్టెంబర్ 6(తరణం బ్యూరో ) నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం కన్నుల పండుగ జరిగింది సమాజంలో గురువుల స్థానం అత్యంత ఉన్నతమైనదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఈ సందర్భంగా అన్నారు గురువారం సాయంత్రం పట్టణంలోని ఆర్కే కన్వెంక్షన్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా ఉపాధ్యయులందరికి కలెక్టర్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలన్నారు. మెరుగైన సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమైందని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు సంవత్సరాలుగా జిల్లా పదవతరగతి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని ప్రశంసించారు. ఇందుకు కారణమైన ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలో ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికవ్వడం గొప్పవిషయమని, ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు చేరే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు.అనంతరం ఖానాపూర్ శాసనసభ్యులు మాట్లాడుతూ, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దేశాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సర్కార్ బడుల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటికే అమ్మ









ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగు పరిచిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేస్తుందని తెలిపారు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ హైమద్ మాట్లాడుతూ, మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్యదేవోభవ గా గురువులు గౌరవింపబడతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరశురామ్, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు,

ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు

## డీఎస్పీ గంగారెడ్డి




నిర్మల్ సెప్టెంబర్ 6(తరణం బ్యూరో ) నిర్మల్ పట్టణంలో గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు డిఎస్పి గంగారెడ్డి తెలిపారు పట్నంలోని మంచిర్యాల చౌరస్తా వద్ద ఎస్సై రమేష్ సిబ్బందితో కలిసి అనుమానంతో విచారిస్తున్న చాచా టీ సెంటర్ వద్ద చౌసబ్రార్ షేక్ రఫాయి ప్లాస్టిక్ కార్లో విడియా గల గంజాయి వ్యక్తికి అమ్ముతుండగా పట్టుకున్నారు అరెస్టు చేసినట్టు తెలిపారు

# పైసా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

నిర్మల్ సెప్టెంబర్ 6(తరణం బ్యూరో ) ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం భైంసా ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిల్లో మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. రోగులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని, సరిపడినన్ని బెడ్లు, మందులు, ఇతర వైద్య పరికరాలు నిరంతరం అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వైద్యులంతా తప్పనిసరిగా సమయపాలనను పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. ఇన్ పేషెంట్, బయటి రోగుల విభాగం, మందుల గది, ఇంజక్షన్లు, టీకాల గదిని పరిశీలించి. ప్రసూతి, ఆరోగ్య శ్రీ విభాగాలకు సంబంధించిన అన్ని రకాల రిజిస్టర్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రుల్లో గల సౌకర్యాలు,



అందిస్తున్న చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కోమల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు కాశీనాథ్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డైల్ 100 కి ఫోన్ చేస్తున్న వ్యక్తి జైలుపాలు

## సి ఐ సైదా రావు



ఖానాపూర్ సెప్టెంబర్ 6(తరణం బ్యూరో )ఖానాపూర్ మండలం రామ్ రెడ్డి పల్లె గ్రామానికి చెందిన శివరాత్రి లక్ష్మణ్ అనెవ్యక్తి మద్యం మత్తులో అకారణంగా డయల్ హండ్రెడ్ కు కాల్ చేసి జైల్ పాలయ్యాడనిసిఐ సైదా రావు ఎస్ఐ లింబాద్రిలు తెలిపారు డయల్ 100 నెంబర్ కు అకారణంగా పలుమార్లు ఫోన్ చేస్తూ పోలీసు విలువైనవిధులను సమయాన్ని వృధా చేయడం పట్ల న్యూ సెన్స్ కేసు పెట్టి కోర్టు లొ హాజరుపరచగా మెజిస్ట్రేట్ రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదారావు ఎస్సై జి లింబాద్రి తెలిపారు

# మట్టి గణపతులనే పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుకుందాం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జలకన్య కాలనీ, అల్విన్ కాలనీ ఫేస్-2 కాలనీ సభ్యుల ఆధ్వర్యంలో జలకన్యలో ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ నాయకులు, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావుతో కలిసి మట్టి వినాయకులను పంపిణీ చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పర్యావరణాన్ని రక్షించాలనే గొప్ప సంకల్పంతో ప్లాస్టిక్ నివారణ చర్యలో భాగంగా మకజొన్నతో తయారు చేసిన స్టార్చ్ బ్యాగులను వాడాలన్నారు. గణేశ్ నవరాత్రి వేడుకల్లో ప్రజలు మట్టి విగ్రహాలను నెలకొల్పి చవితి వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. వినాయకుడు నగర ప్రజల సకల విఘ్నాలను తొలగించి ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలను ప్రసాదించాలని అర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్ రావు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఇస్మాయిల్ పట్వారీ శశిధర్, నవీన్ రెడ్డి, రెహ్మాన్, రవి, వాసు, సంగమేష్, మౌలానా, స్వరూప్, రూబెన్, శివ, లింగం, రమేష్, ప్రభాకర్, లింగం, షాహిద్, బాజిబాబు, శ్రీనివాస్ గౌడ్, హరనాథ్ గౌడ్, ప్రసాద్,





శ్రీనివాస్, రమేష్, వెంకట్ రమణ, మహిళలు సత్తుర్ శిరీష, దుర్గ, లహరి డివిజన్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కార్యాలయంలో వినాయక ఉత్సవం ఏర్పాట్లపైసమన్వయ సమావేశం నిర్వహించిన జోనల్ కమిషనర్.

## .ఉపేందర్ రెడ్డి

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి సమక్షంలో వినాయక ఉత్సవం 2024 ఏర్పాట్లను సమీక్షించేందుకు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరంలో ఎదురైన సవాళ్లను ప్రస్తావించారు. అనంతరం ఈ సంవత్సరం వినాయక ఉత్సవం సజావుగా జరుపుకోవడం కోసం కొన్ని సూచనలు తెలియజేశారు. వాటిలో మంచినీటి సదుపాయాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడడం, ఊరేగింపు మార్గాల వద్ద చెట్ల కొమ్మలు తొలగించ డం, పరిశుభ్రత కలిగిన ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, ఊరేగింపు మార్గాల్లో ఉన్న రహదారులపై గోతులు పూడ్చడం, రోడ్లను తక్షణం మరమ్మతు చేయడం, హంగ్ అవుట్ కేబుల్స్ తొలగించడంవంటి అంశాలను చర్చించారు. సానిటేషన్ చర్యలను విస్తృతంగా చేపట్టడం, దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, ఊరేగింపు మార్గాల్లో వీధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడాలని అన్నారు. విగ్రహాలు మునిగించే ప్రాంతాలలో క్రేన్ ల సంఖ్యను పెంచడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఈ చర్యల ద్వారా వినాయక ఉత్సవం 2024 సజావుగా, పరిశుభ్రంగా, సురక్షితంగా జరగాలని కోరారు. ఈ ఏర్పాట్లను వేగవంతంగా అమలు






చేసేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ లు, సూపరింటెం డింగ్ ఇంజినీర్లు ఎస్ ఈఈ ఇంజినీర్లు ఈఈ ఎస్, అదనపు వైద్య ఆరోగ్య అధికారి ఏ ఎమ్ హెచ్ ఓ,డిప్యూటీ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

07.09_Thur-Tharanam 1-8.qxd 9/6/2024 6:25 PM Page 6



# మెదక్ జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**మండపాల ఏర్పాటులో పోలీస్ వారి సూచనలు పాటించాలి**
**సోషల్ మీడియాలో వచ్చే పుకార్లును నమ్మొద్దు**
**ఏ సమస్య వచ్చిన లోకల్ పోలీస్ వారికి లేదా డయల్ -100 కు కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 సమాచారం అందించండి**
**మెదక్ జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి**



( మెదక్ జిల్లా) సెప్టెంబర్ 06 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 7 వ తేది నుండి జరగబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను, ఈద్ - మిలాద్- ఉన్ -నబీ,ఇతర పండగలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా జిల్లా ఎస్.పి. శ్రీ.డి.ఉదయ్ కుమార్ వినాయక చవితి మండపాల నిర్వాహకులకు, పీస్ కమిటి సభ్యులకు సూచించారు. ఒక మతాన్ని ఇంకో మతం వారు ఆదరించుకుంటూ పండుగలు జరుపుకునే సంస్కృతి ప్రశాంతమైన మెతుకు సీమగా పిలువబడుతున్న మెదక్ జిల్లాలో ఉన్నదని అది ఏంతో సంతోషకరమైన విషయం అని, ఈ అనవాయితీ నీ అలాగే కొనసాగించాలని అన్నారు.రానున్న రోజుల్లో జరిగే పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఇతర మతస్తులను గౌరవిస్తూ తమ పండుగలు శాంతి యుతంగా జరుపుకోవాలని, ఇలాంటి సమయాల్లో ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని తెలిపారు అనుమతీ పొందిన మండపాలకు నిమజ్జనం వరకు పోలీస్ వారి సహకారం ఉంటుందని, ఇదివరకే అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పండగల సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్ల పై ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడటం జరుగుతుందని అన్నారు.రాత్రి సమయాలలో మండపాల దగ్గర తప్పని సరిగా నిర్వాహకులు ఉ ఒడాలని, గస్తీ పోలీసులు కూడా అక్కడకు వచ్చి చెక్ చెయ్యడం జరుగుతుందని అన్నారు. నిమజ్జనం జిల్లా యంత్రాంగం సూచించిన ప్రదేశాలలో మాత్రమే జరుపాలని , నిమజ్జన ప్రదేశాలలో క్రెన్స్, బారికెడ్స్ వంటివి ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని అన్నారు.పండుగల సమయంలో అక్కడక్కడా ఏమైనా చిన్న సంఘటనలు జరిగితే లోకల్ పోలీసుల దృష్టికి లేదా డయల్ -100 కు కానీ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712657888 సమాచారం అందించాలని అన్నారు.ఎవరైనా ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే అలాంటి వారిపై ప్రత్యేక నిఘా పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా వివిధ కులాల మత పెద్దలు, మసీదులు, దేవాలయాలు, చర్చ్ ల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ర్యాలీలు సభలు సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు.ణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని, ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,నిమజ్జనం తేదీ,ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేలను ఏర్పాటు చేయరాదని ఎస్పీ తెలిపారు.మండపాల ఏర్పాటులో పోలీస్ వారి సూచనలు పాటించి ఏలాంటి ప్రమాదాలకు గురికాకుండా మండపాల నిర్వాహకులు చూసుకోవాలని, పండగలను ప్రశాంతంగా జరుపుకునేందుకు నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించాలని ఎస్పీ గారు కోరారు.

# శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




పఠాన్ చేరు, సెప్టెంబర్ 06 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోనీ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని శ్రీ వాగ్దేవి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి పాఠశాలలో వాగ్దేవి -2, గ్లోరియస్, వ్యాస పాఠశాలలకు సంబందించిన ఉపాధ్యాయు లు సంయుక్తంగ నిర్వహించు కున్నారు. సమాజంలో గురువుల యొక్క సముచిత స్థానం ఉపాధ్యాయుల ప్రాముఖ్యత గురించి శ్రీ వాగ్దేవి పాఠశాల వ్యవస్థాపకుడు ఉదయ్ భాస్కర్ రెడ్డి వివరించారు. ఆయన ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ భాస్కర్ రెడ్డి ఉపాధ్యాయులను, పత్రికేయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అట పాటలతో ఘనంగా ఉ పాధ్యాయుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్లోక పాఠశాల వ్యవస్థాపకుడు హరికృష్ణ రెడ్డి, గ్లోరియస్ కరెస్పాండంట్ సింహాచలం, వశిష్ట పాఠశాల కరెస్పాండంట్ లోకానాదం, బొల్లారం పబ్లిక్ స్కూల్ కరెస్పాండంట్ ప్రభు, వివేకానంద కరెస్పాండెంట్ కరుణసాగర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జిలు సాగరిక, గిరిజ, పవిత్ర, రష్మిత, స్థానికులు గుండ్ల మహేందర్ రెడ్డి, కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ రెడ్డి, వినోద్, రామకృష్ణ, చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతం యూనివర్సిటీ లో ఉత్సాహంగా ఉపాధ్యాయ దినోత్సవం



పటాన్ చెరు, సెప్టెంబర్ 06 (తరణం ప్రతినిధి):భారతదేశ మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపాధ్యా య దినోత్సవాన్ని' సగర్వంగా జరుపుకుంది. యువడను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కీలక పాత్రను, దేశ నిర్మాణానికి వారి అమూల్యమైన సహకారాన్ని గుర్తించడానికి ఈ ప్రత్యేక రోజు అంకితం చేయబడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గీతం విద్యార్థులు, అధ్యాపకులంతా హాజరు కావడంతో సభ ప్రారంభమైంది. ఆయా విద్యార్థులు వారి వారి అధ్యాపకుల నిరంతర కృషి, అంకితభావాలను గుర్తిస్తూ శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆశీర్వాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు సహా విశిష్ట ప్రముఖులు, ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాముఖ్యతను ఎత్తిచూపుతూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. జ్ఞాన ప్రకాశానికి ప్రతీకగా, జ్యోతి ప్రజ్వలనతో ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. తమ విభిన్న ప్రతిభను ప్రదర్శించే పలు సాంస్కృతిక కార్యక్రమాలను కృతజ్ఞతా భావంతో విద్యార్థులు, నిర్వహించారు. సంప్రదాయ, పాశ్చాత్య నృత్యాలతో పాటు కచేరీలను ప్రదర్శించి, వాటిని తమ అధ్యాపకులకు అంకితం చేశారు. హృదయాలనుహత్తుకునే ఒక వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించి, అందులో తను అధ్యాసకులకు హృదయపూర్వక కృతజ్ఞత లను తెలియజేశారు. అంతే కాకుండా, అధ్యాపకుల కోసం కొన్ని ప్రత్యేక క్రీడాపోటీలను నిర్వహించి, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ప్రొఫెసర్ కె.మారుతీప్రసాద్ కు ఉత్తమ ఉపాధ్యాయుడు, పద్మజలకు ఉత్తమ అధ్యాపకురాలు అవార్డులిచ్చి సత్కరించారు. ఈ రోజును చిరస్మరణీయంగా మార్చడానికి సహకరించిన వారందరికీ విద్యార్థి సమన్వయకర్త కృ తజ్ఞతలు తెలియజేశారు. చివరగా, హాజరైనై వారందరికీ ఫలహారంతో పాటు, తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలతో జనరల్ ఆసుపత్రిలో అందుబాటులోకి ఎస్డిపి మిషన్

నిర్మల్ సెప్టెంబర్ 6(తరణం బ్యూరో ) జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చొరవతో సింగిల్ డోనర్ ప్లేట్లెట్ మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని ఆసుపత్రి పర్యవేక్షకులు డా. సునీల్ కుమార్ తెలిపారు. ఈ పరికరం ద్వారా జనరల్ ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ అడ్మిట్ అయిన వారికోసం ఎస్డిపి డోనర్లు అందుబాటులో ఉంటే సదరు పేషెంట్ కు ఉచితంగా ప్లేట్లెట్లు ఎక్కించడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల సారంగాపూర్ మండలం చించొలి (బి) గ్రామానికి చెందిన ఓ మహిళకు 19వేల ప్లేట్ లెట్ కౌంట్ లు ఉంటే జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఉచితంగా ప్లేట్లేట్లు ఎక్కించడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో లో ఈ సౌకర్యం వినియోగించుకుంటే సదరు మహిళకు దాదాపు 15వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. కావున జిల్లా ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# శివాజీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులుగా..రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ చందానగర్ డివిజన్ పరిధిలో గల శివాజీనగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఈ మధ్యనే జరగగా అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీని ఎమ్మెల్యే శాలువలతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ..శివాజినగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తూ ఇకనుండి వారి కార్యోన్ముక్తులై ముందుకు సాగాలని సూచించారు. వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, వారితోకలిసి కాలనీలో అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే అరికెపూడి ఆశాభావం వ్యక్తం చేశారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు శివాజీనగర్ ప్రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ వాసులందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యలపై వీలైనంత త్వరగా స్పందిస్తానని భరోసానిచ్చారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి నడుం బిగించాలని, ఒక ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గాంధీ పిలుపునిచ్చారు. శివాజీనగర్ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకై పెద్దపీట వేస్తానని వారికి హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శివాజీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ దీక్షిత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చందపేట రమేష్, కోశాధికారి శివ ప్రసాద్, అడ్వైజరీ కమిటీ మెంబర్స్ అఖిల్ సక్సేన, ఫహీం, సుబ్రమణ్యంరాజు, కళ్యాణ్, సాయి వెంకట్ సీనియర్ కమిటీ మెంబర్స్ ఎస్ఎన్ రెడ్డి, నర్సింలు, రామారావు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా..మహేశ్ కుమార్ గౌడ్





INDIAN NATIONAL CONGRESS

Phone (O) : 011-23019320
011-23019080
E-mail : kcvenugopal.org@gmail.com
kcvenugopal.in@gmail.com
Website : www.inc.in

ALL INDIA CONGRESS COMMITTEE

K.C. VENUGOPAL, M.P.
General Secretary

24, AKBAR ROAD,
NEW DELHI-110 011

September 6, 2024

PRESS RELEASE

Hon'ble Congress President has appointed Shri B. Mahesh Kumar Goud as the President of the Telangana Pradesh Congress Committee, with immediate effect.

The party appreciates the contributions of the outgoing PCC President, Shri A. Revanth Reddy.

(K.C. Venugopal)

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (తరణం ప్రతినిధి):తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం ఐఏసీసీ అధికారికంగా ప్రకటించింది. రెండు వారాల క్రితమే ప్రక్రియ పూర్తిగా..ఇవాళ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. అయితే వివిధ సామాజిక కోణాలలో అధ్యక్షుడి ఎంపికపై చర్చలు జరిగాయి. ఇటీవల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఇటీవల ఢిల్లీ వేదికగా ప్రత్యేకంగా చర్చించారు. ఈ చర్చల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు పీసీసీ పదవిని కట్టబెట్టాలనే తుది నిర్ణయానికి వచ్చి మహేశ్ కుమార్ కు బాధ్యతలు అప్పగించారు.

# పెంచలకోన నరసింహ స్వామిని దర్శించుకున్న కమలాపురం ఎమ్మెల్యే



కమలాపురం, సెప్టెంబర్ 6(తరణం విలేకరి) కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి శుక్రవారం పెంచలకోన నరసింహస్వామి దర్శించు కున్నారు.. ఆలయ అర్చకులుఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కి దర్శనమనంతరము వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. ఎమ్మెల్యే తల్లి పుత్తా.సరళమ్మ కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. .

# అంగళ్ళు లో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చెయ్యాలి.



మదనపల్లి సెప్టెంబర్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :కురబలకోట మండలంలో ని అంగళ్ళు బస్టాండ్ సర్కిల్ లో అన్నక్యాంటీన్ ఏర్పాటు చెయ్యాలని మండల ప్రజలు కోరుతున్నారు. అంగళ్ళు లో పోలీస్ అవుట్ పోస్ట్ ఎదురుగా జాతీయ రహదారికి పడమరవైపు, జిల్లా సహకార బ్యాంకు ఎదురుగా ఉన్న కాళీ స్థలంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు కు ప్రభుత్వస్థలం అందుబాటులో ఉందని పేర్కొంటున్నారు. ప్రస్తుతం అ స్థలం ఆక్రమణకు గురైందని, కావున అ స్థలాన్ని కాళీ చేయించి పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని గట్టిగా వినబడుతొంది. నిత్యం కూలీలతో కిక్కిరిసే టమోటా మార్కెట్ కు అందుబాటులో అంగళ్ళు బస్టాండ్ లో ఏర్పాటుచేస్తే ప్రయాణీకులకు,కూలీలకు,రైతులకు, చిరు వ్యాపారులకు మేలు జరుగుతుందని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎన్.సి.సి క్యాడెట్లకు విద్య, ఉద్యోగాలలో అద్భుతమైన అవకాశాలు ఉంటాయి

**-30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి.**





కడప, చిన్న చౌక్, సెప్టెంబరు-06-(తరణం విలేఖరి)-ఎన్.సి.సి క్యాడెట్లకు విద్యా, ఉద్యోగాలలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని 30 ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ సూర్యనారాయణ మూర్తి అన్నారు. కడప నగరంలోని తెలుగు గంగ కాలనీలో సెప్టెంబర్ 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న కంబైండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ (సి.ఎ.టి.సి)లో భాగంగా చేసిన ప్రారంభోపన్యాసంలో ఎన్.సి.సి. 'సి' సర్టిఫికెట్ పూర్తి చేసిన క్యాడెట్లకు త్రివిధ దళాలలో నేరుగా ఆఫీసర్ స్థాయి ఉద్యోగాలలో స్థిరపడే అవకాశం ఉందని, దీనికి అవసరమైన శిక్షణను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా క్యాంపులో నేర్చుకున్న అంశాలని తమ రోజువారి జీవితంలో అలవాటుగా చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్ లెఫ్టినెంట్ నీలయ్య, ఎన్.సి.సి అధికారులు లెఫ్టినెంట్ మహేష్, శివరాం, గంగాధర్ పరేడ్ శిక్షకులు సుబేదార్ మేజర్ అనిల్, సి.ఎల్.ఎన్. రెడ్డి, కొండారెడ్డి, బస్నెట్ ఆఫీస్ సిబ్బంది సూపరెండెంట్ సరస్వతి, డేవిడ్, సీనియర్ అసిస్టెంట్లు ఉమా, ప్రియ, జయసుధ, జూనియర్ అసిస్టెంట్ రాజగోపాల్ రెడ్డి, శివ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

# గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు మొక్కలు పంపిణీ.

**కాలుష్య నియంత్రణ గ్రీన్ హార్ట్ సంస్థ ముఖ్య ఉద్దేశం. పర్యావరణ హితం గా పండుగ జరుపుకోవాలన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా.**



మదనపల్లి సెప్టెంబర్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ, మదనపల్లె గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణాన్ని కాపాడటానికి మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామనే నినాదం తో మట్టి విగ్రహాలు మొక్కలు పంపిణీ చేశారు. శుక్రవారం స్థానిక ఎన్ టి ఆర్ సర్కిల్ నందు జరిగిన విగ్రహాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష హాజరయ్యారు. ఇందులో భాగంగా 200 పైగా మట్టి వినాయక విగ్రహాలు, మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, మత సమరస్యానికి నిదర్శనం గా జరుపుకొనే వినాయక చవితి పండుగ ప్రతి కుటుంబం లోన సంతోషాన్ని నింపాలని కోరుకొంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణహితంగా పండుగను జరుపుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. గ్రీన్ హార్ట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రకృతి హితం కోసం మట్టి వినాయకుడిని, పూజించి పర్యావరణాన్ని రక్షిద్దామని పిలుపునిచ్చారు. మట్టి వినాయక విగ్రహాలు వాడండి, పర్యావరణాన్ని కాపాడండని సూచించారు. వినాయక విగ్రహాల తయారీలో రంగులు, రసాయనాలు వాడి, నీటిని కలుషితం చేయకండని కోరారు. చిన్న చిన్న విగ్రహాలనే వాడండని, పెద్ద విగ్రహాలను వాడి ప్లాస్టిక్ వస్తువులు, యితర వస్తువులతో నీటి కలుషితం చేస్తూ జలచరాలకు ప్రాణ హాని తలపెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ త్యాగరాజు, యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, బిల్డర్ తమ్మిశెట్టి రామకృష్ణ ,కోన భాస్కర్, బొమ్మశెట్టి పురుషోత్తం, అదెప్ప, రెడ్డి రాయల్, సిద్ధార్థ, ప్రభాకర్, కట్ట లక్ష్మీనారాయణ, నారాయణ స్వామి, చలపతి, రాటకొండ శ్రీనివాస నాయుడు, గిరి, ఎన్95 అదినేత నక్కింటి మోహన, మైసూర్ శ్రీనివాసులు యాదవ్, వేల్పుల వెంకటేష్ , రేపన నాగరాజు లు పాల్గొన్నారు.

# పండుగ పూట కూడా ఆప్కాస్ సిబ్బంది పస్తులేనా.?

**నాలుగవ రోజు మోకాళ్ళపై నిలబడి నిరసన. ఆప్కాస్ సిబ్బందిపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి. ఏఐటీయూసీ**




మదనపల్లి సెప్టెంబర్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది వినాయక చవితి పండుగ పూట వేతనాలు లేక పస్తులు ఉండాల్సిందేనా అని ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప లు అధికారులను ప్రశ్నించారు. శుక్రవారం ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాలుగవ రోజు మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆప్కాస్ సిబ్బంది నెల నెలా డ్యూటీలు చేస్తున్నా కూడా వేతనాలు ఆప్కాస్ అధికారులు చెల్లించడం లేదన్నారు. దింతో కుటుంబ పోషణ, పిల్లల చదువుల ఫీజులు,ఇతర కుటుంబ అవసరాలకు డబ్బులు లేక అప్పులు చేసుకుంటూ ఇంటి అద్దెలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో బ్రతుకు వెల్లడిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది నెల నెలా జీతాలు తీసు కుంటున్నారని అందుకు భిన్నంగా మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో అధికారులు వ్యవహరిస్తున్నా రని ఆరోపించారు. ఆప్కాస్ సిబ్బంది వేతనాలు తక్షణమే చెల్లించడానికి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్కాస్ సిబ్బంది జ్ఞానశేఖర్, హరికృష్ణ, మాధవి, మృదుల, రేవతి, గంగాదేవి, తులసి, మల్లికార్జున, జయశ్రీ, పెద్దన్న లు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలనుభావి తరాలకు అందించాలి.

**బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డి. పాఠశాలలో ఘనంగా ముందస్తు వినాయక చవితి వేడుకలు.**



మదనపల్లె సెప్టెంబర్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : భారతీయ ఆచార, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకే ఆదర్శమని మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లి లోని బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణంలో ముందస్తు వినాయక చవితి సంబరాలు అంబరాన్నంటాయి. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. వారు తయారు చేసిన మట్టి గణపయ్యలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ముందుగా కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు మొరుంపల్లి రజినీలు గోమాతకు పూజ చేసి మన సంస్కృతిని గొప్పతనాన్ని తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఏ మంచి పనిని మొదలు పెట్టాలన్న ముందుగా వినాయకుడిని పూజిస్తామన్నారు. అయన దేవతలందరికీ ఆదిదేవుడని పురణాలు చెబుతున్నాయన్నారు. పట్టణం,పల్లెల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ అన్నారు. మన పూర్వీకులు అందించిన పర్వదినాలను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవడం ద్వారా భావితరాలకు మన సంస్కృతి,సాంప్రదాయాలను అందించవచ్చునని విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాలయు మహారాజ గోపురం ప్రారంభోత్సవ కార్యక్రమం

**ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





అన్నమయ్య సెప్టెంబర్ 6 (తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన రామాలయ మహారాజ గోపురాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. గాలివీడు మండలంలోని రామాలయానికి చేరుకున్న మంత్రికి వేద పండితులు మంగళ వాయిద్యాల నడుమ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా గాలివీడు మండల ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు మంత్రికి ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.

# నందిమండలం పిహెచ్ సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### -పీహెచ్ సి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్





కడప, సెప్టెంబర్ 6 (తరణం బ్యూరో) : పెండ్లిమర్రి మండలం నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారుప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత నెల రోజులుగా ఒక్క కాన్పు కేసు కూడా నమోదు కాకపోవడంపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణా తీరుపై సంబంధిత మెడికల్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సువిశాలమైన, ప్రశాంత వాతావరణంలో ఆసుపత్రిని సక్రమంగా సద్వినియోగం కాకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే ప్రాంగణంలో ఆధునీకరించిన మరో భవనంలో పూర్తి మౌలిక సదుపాయాలతో సెప్టెంబర్ చివరి నాటికి పిహెచ్ సిని నిర్వహించేలా, ప్రస్తుతం నడుస్తున్న బిల్డింగ్ లో లేబర్ వార్డు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. అక్టోబర్ మాసంలో ఆరోగ్య కేంద్రంలో కనీసం 10 కాన్పులు నమోదయ్యేలా స్థానిక ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ప్రజలు వైద్యానికి కడప, వేంపల్లె ఆసుపత్రులకు పరుగులు తీయకుండా ఇక్కడే మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాల పనితీరు సక్రమంగా నడిచేలా చూడాలని మెడికల్ ఆఫీసర్ డా. వినయ్ కుమార్ రెడ్డిని ఆదేశించారు

# కొలువుతీరిన బొజ్జ గణపతులు.



కమలాపురం, సెప్టెంబర్ 6(తరణం విలేఖరి) వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కమలాపురం మండలం వ్యాప్తంగా బొజ్జ గణపతులు తీరారు. కమలాపురంలోని ప్రతి వాడ వాడ లో. ప్రతి పల్లెల్లోనూ గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించుకొనుటకు వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. యువకులు ఆనంద, ఉత్సాహాలతో, కేరింతలతో వినాయకులను జై బోలో గణేష్ మహరాజ్ కు అనే నినాదాలు చేస్తూ విగ్రహాలను తీసుకుని వచ్చి మండపాలలో నెలకొల్పారు.భ క్తి శ్రద్ధలతో. వినాయక చవితి పూజల నిర్వహించడం ఏర్పాటు చేస్తున్నారు. దీనితో మండల వ్యాప్తంగా పండగ శోభ అలంకరించుకుంది

# గురువును గుండెల్లో దాచుకున్న కరాటే విద్యార్థులు.

### ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్ కు ఘనంగా సన్మానం.

మదనపల్లి సెప్టెంబర్ 6, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :విద్యార్థులను ఆత్మరక్షణ కరాటే విద్యలో మేటిగా తీర్చిదిద్ది సమాజ ఉపకారిగా పేరొందిన గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్ ను విద్యార్థులు గుండెల్లో దాచుకుని తమ అభిమానాన్ని చాటి చెప్పారు. ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన డాక్టర్ ఏ.ఆర్. సురేష్ ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థులతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలుగ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్. సురేష్ ఆధ్వర్యంలో ఒకినావా గొజరియో దూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు గ్రాండ్ మాస్టర్ అనంతన్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ కరాటేలో ఉన్నత స్థాయిలో రాణించడాని కరాటే విద్య అందించిన గురువు అనంతన్ మరచిపోకుండా పూజించడం జరుగు తోందన్నారు. గురువులు అంటే కేవలం శాస్త్రాన్ని మాత్రమే చెప్పేవాళ్ళు కాదని, శాస్త్రం యొక్క అర్థం తామే అని ఎరిగినవారు కనుక శిష్యులకు



అర్థమయ్యే లాగా బోధించగలరన్నారు. గురువు అందించిన విద్య మరచి పోకుండా మరికొందరికి నేర్పించ గలిగితే అదే గురువుకు ఇచ్చే దక్షిణ అన్నారు. గురువు అంతర్యం తెలుసుకుని సుఖ దుఃఖాలకు అతీతంగా ఆనందం ఇవ్వ గలిగేలా చేసే జ్ఞాపకాల రోజు ఉపాధ్యాయ దినోత్సవం అని గుర్తు చేశారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ విద్య అర్థం బోధించిన గురువు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారి మఠం లోని మత్స్యకారులకు మార్కెటింగ్ కోసం స్థలం కేటాయించాలి

### - బెస్త సంఘం నాయకులు బోలా శ్రీనివాసులు డిమాండ్



బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 06(తరణం విలేఖరి) : బ్రహ్మసాగర్ లో చేపలు పట్టి అమ్ముకొని జీవనం సాగించే మాస్యకారులకు మార్కెటింగ్ చేసుకొనుటకు 15 సెంట్లు స్థలం కేటాయించాలని ఫిష్ డిపార్ట్మెంట్ కి చెందిన జిల్లా డైరెక్టర్ (డిడి) కె.శాంతి ని బెస్త సంఘం నాయకులు బోలా శ్రీనివాసులు కోరారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు బోలా శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మసాగర్ లో చేపల వేట చేసుకునేందుకు స్థానికంగా ఉన్న మత్సకారులకు గతంలో 37 మందికి ప్రభుత్వం లైసెన్సలు మంజూరు చేయగా, ఇంకా 30 మంది లైసెన్స్ ల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. స్థానికంగా ఉన్న మత్సకారులు మార్కెటింగ్ చేసుకునేందుకు స్థలం లేక ఎవరి ఇంటివద్దనే వారు చేపల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. మత్సకారుల జీవనం కోసం గతంలో 15 లక్షల చేపపిల్లలను బ్రహ్మసాగర్ లో వదలడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి బ్రహ్మసాగర్ లో చేపల వేట చేసుకునేందుకు కొత్తవారికి లైసెన్స్ లు మంజూరు చేసి, మార్కెటింగ్ చేసుకునేందుకు స్థలం కేటాయించాలని ఆయన అధికారులను కోరినట్లు తెలిపారు.

# ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరం

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్





కడప, సెప్టెంబర్ 6 (తరణం ప్రతినిధి )2024 సెప్టెంబర్ 6 తేదీన కడప నగరం ఆదిత్య కళ్యాణ మండపం నందు శ్రీ వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల వారు ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు, ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ విచ్చేశారు. విద్యాహక్కు, ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరము మొదలగు అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా ప్రవేశించిన లేదా జూనియర్ విద్యార్థులను అవమానించడం లేదా వేధించడం వంటివి ఉంటాయి అని అన్నారు. ఇది తరచుగా ప్రాణాంతకముగా ఉంటాయి, ఇందులో కొత్తవారు మానసిక లేదా శారీరక హింసకు గురవుతారు అని అన్నారు.ర్యాగింగ్ లో లైంగిక వేధింపులు, స్వలింగ సంపర్క దాడులు, బట్టలు విప్పడం, బలవంతంగా అశ్లీలమైన, అశ్లీల చర్యలు, సంజ్ఞలు, శారీరక హాని లేదా ఆరోగ్యానికి లేదా వ్యక్తికి ఏదైనా ఇతర ప్రమాదాన్ని కలిగించే అన్ని రకాల శారీరక వేధింపుల చర్యను ర్యాగింగ్ విభాగంలో క్రిమినల్ కొలతలతో చేర్చవచ్చు.ర్యాగింగ్ శిక్షలు:ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరము. 1997లో తమిళనాడు రాష్ట్రం తొలిసారిగా ర్యాగింగ్ కు సంబంధించిన చట్టాలను ఆమోదించింది. 294 - అశ్లీల చర్యలు, పాటలు పాడమని బలవంతంగా చేయమన్నందుకు శిక్ష323 - స్వచ్ఛందంగా బాధ కలిగించినందుకు శిక్ష324 - ప్రమాదకరమైన ఆయుధం లేదా మార్గాల ద్వారా స్వచ్ఛందంగా గాయపరిచినందుకు శిక్ష .325 - స్వచ్ఛందంగా తీవ్రమైన బాధ కలిగించినందుకు శిక్ష326- ప్రమాదకరమైన ఆయుధం ద్వారా స్వచ్ఛందంగా తీవ్రమైన గాయాన్ని కలిగించినందుకు శిక్ష339-తప్పు నిగ్రహం కు శిక్ష340-తప్పు నిర్బంధం కు శిక్ష 341-తప్పు నిగ్రహానికి శిక్ష342-తప్పుగా నిర్బంధించినందుకు శిక్ష, ఎవరైనా, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, ఏదైనా విద్యా సంస్థలో లేదా వెలుపల ర్యాగింగ్కు పాల్పడినా లేదా ప్రోత్సహించినా లేదా ప్రచారం చేసినా, నేరారోపణపై రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానాతో పాటు పొడిగించబడవచ్చు అని అన్నారు. పది వేల రూపాయలకు లేదా రెండింటితో, విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించి ఉన్నత శిఖరాలను నిర్వహించాలి అని అన్నారు. విద్యాహక్కు మొదలగు అంశాలను వివరించారు. జాతీయ న్యాయ అధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100, ఉచిత న్యాయ సహాయము గురించి తెలియజేశారు. ఏమైనా సమస్యలు ఉ oటే జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కడప వారి దృష్టికి తీసుకుని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డి ఎస్ ఆర్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎన్ పి. మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్స్, లెక్చరర్స్, వివేకానంద మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్

### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి
### కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్



కడప, సెప్టెంబర్ 6( తరణం ప్రతినిధి )2024 సెప్టెంబర్ 6 తేదిన కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి శ్రీదేవి సూచనల మేరకు కడప జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్ కడప న్యాయ సేవా సదన్ నందు పోలీస్ అధికారులకు ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ 2024 సెప్టెంబర్ 14 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు, పోలీస్ స్టేషన్ ల వారీగా కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.